# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 15 | 18.09.2025 | గురువారం | పేజీలు : 02




## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న విప్ బీర్ల అయిలయ్య
- స్వాగతం పలికిన ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి** : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరెట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిధిగా హాజరై, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ పూలబొకేను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిధి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించిన అనంతరం ముఖ్య అతిధితో పాటు ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ ,జడ్పీ సీఈఓ మాధురి షా, ఆర్డీవో అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు. వేడుకల అనంతరం ఈరోజు నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలను పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవ 2025 లో భాగంగా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సెల్ఫీ ఫోటో లు దిగి స్వచ్ఛతాయే మన నినాదం, ఆరోగ్యమే అన్నింటి కన్నా ప్రధానమని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి వసంత, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్, మాధవి లత, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శ్రీధర్ రావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి పొంగులేటి



**పాలకుర్తి వాణి, హనుమకొండ:** జిల్లా కేంద్రంలోని మొదట అదాలత్ సర్కిల్ లో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ప్రజాపాలనలో ఐడిఓసి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిడబ్ల్యూఎంసి కమీషనర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌తో కాంగ్రెస్‌లో కొత్త జోష్

- పీసీసీ అధ్యక్షుడికి ఘన సత్కారం
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి



**పాలకుర్తివాణి, హైదరాబాద్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్గా బాధ్యతలు స్వీకరించి ఏడాది రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి స్వగృహానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేయడానికి చేసిన కృషి అభినందనీయమైని అన్నారు. అన్ని వర్గాల నాయకులను సమన్వయం చేస్తూ పార్టీని గెలుపు దిశగా నడిపిస్తున్న తీరు ప్రతి కార్యకర్తకు నమ్మకం కలిగిస్తోందని తెలిపారు . రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడంలో ఆయన నాయకత్వం కీలకమవుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహేష్ గౌడ్ తపన అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత పార్టీకి కొత్త జోష్ వచ్చింది. కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందని,జిల్లా నుండి రాష్ట్రస్థాయి వరకు ఆయన అందరినీ సమానంగా చూసుకుంటూ ముందుకు నడిపిస్తున్న తీరు ప్రశంసనీయం. కింది స్థాయి కార్యకర్తలకు తగిన గౌరవం ఇస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం విశేషం మని అన్నారు. ఆయన నాయకత్వం వల్ల తెలంగాణ కాంగ్రెస్ మరింత బలపడుతుందని నమ్మకం ఉంది అని పేర్కొన్నారు.



## టీఆర్‌పీ

### తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ బ్యూరో:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని పేరు పెట్టారు. తాజ్ కృష్ణ హోటల్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న స్వయంగా రాజకీయ పార్టీ పేరును ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అధిక సంఖ్యలో బీసీలు ఉన్నారని, రాజకీయ పార్టీ అత్యవసరమని అభిప్రాయపడ్డారు. సెప్టెంబర్ 17 బీసీల తలరాత మార్చే దినంగా తాను భావిస్తున్నానని వెల్లడించారు.

# యూరియా కొరత లేదు..!

- సాగుకు సరిపడా నిలవలు
- కృతిమ యూరియా కొరత సృష్టి స్తే చర్యలు
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్




**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి:** జిల్లాలో సాగుకి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పటిష్ట మైన చర్యలు చేపట్టిందని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. యూరియా సరఫరా మీద వ్యవ సాయ శాఖ, ఎంపీడీఓ, ఎంపీవో, సూపరవైజర్ అధికా రులతో బుధవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో కలిసి ఇంచార్జ్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చి పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ
సెప్టెంబర్ నెలలో మొత్తం 5700 మెట్రిక్ టన్నుల యూరియా అవసరంగా కాగాఈ మొదటి రెండు వారాల్లో 3468 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా కేం ద్రాలకు మాత్రమే కాకుండా, రైతులకి కూడా సరఫరా అయ్యిందన్నారు.మొత్తం అవసరానికి సమానంగా సరఫరా జరుగగా, రైతులు ఆ యూరియాను సకాలంలో కొనుగోలు చేసి వినియోగించుకున్నార న్నారు. ఈ విధంగా యూరియా విక్రయాలు సజావుగా సాగడం వల్ల రైతులు ఎరువుల కొరత అనే సమస్యను ఎక్కడా ఎదుర్కోలేదని రైతుల పొలాల్లో సాగు పనులు ఎలాంటి అంతరాయం లేకుండాకొనసాగుతున్నాయ న్నారు.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 మండలా ల్లో 72 ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా యూరియా పంపిణీ సమర్థవంతంగా జరుగుతోందని ప్రతి గ్రామానికి సమీ పంలోని ఏజెన్సీల వద్ద ఎరువుల నిల్వలు ఉంచడం ద్వారా, రైతులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ అవసరాన్ని తీరించుకుంటున్నారన్నారు.ప్రతి రోజు రెగ్యులర్‌గా యూరియా లారీలు జిల్లా కేంద్రాలకు చేరుతూ ఉండటం వలన రాబోయే వారాల్లో కూడా ఎరువుల కొరత లేకుండా రైతులకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉంటుందన్నారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేటాయించిన ప్రభుత్వ ఏజెన్సీల వద్ద యూరియా సరఫరా కొనసాగు తోందన్నారు.రాబోయే రోజుల్లో కూడా సమయానికి తగినంత నిల్వలు అందుబాటులో ఉంటాయన్నారు. యూరియా సరఫరా సజావుగా సాగేందుకు సూపర వైజర్ లుగా నియామకం అయిన అధికారులు అలాగే గ్రామ, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీవో, పోలీస్ రెవిన్యూ అధికారులు సమన్వయము గా పని చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడా లన్నారు. కేటాయించిన కేంద్రాలను సూపరవైజర్ లు ప్రతీ రోజు విజిట్ చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడ కృతిమ యూరియా కొరత రాకుండా చూస్తూ యూరియా సరఫరా సజావుగా జరిగేలా బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**పాలకుర్తి వాణి, పాల కుర్తి టౌన్:** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భం గా మెగా రక్తదాన శిబి రాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలకుర్తి దేవరుప్పుల కొడకండ్ల మండలాల కార్యకర్తలు పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ విమోచన దినం అని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు అని అన్నారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరా న్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ పురోగతి సాధిస్తోంది అని, నరేంద్ర మోడీ నాయకత్వమే ఈ దేశానికి శ్రీ రామరక్ష అని తెలిపారు.మోడీ జన్మదినం సెప్టెంబర్ 17నుండి గాందీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి మండలం అద్యక్షుడు మారం రవికుమార్ సమన్వయం చేయగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దొంగరి మహేంద ర్,కన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్, కార్యదర్శి దుంపల సంపత్,క మ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్ ,సొసైటి డైరెక్టర్ ఈర్ల రాజు, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్,మచ్చ సునీల్,బోనగిరి శ్రీనివాస్,గుడికందుల సోమేశ్వర్, శ్రీను నాయ క్,గణ గణ రాజు,నర్సింహ చారీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వము జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అద్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య , జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేశ్ కుమార్ , జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బెన్షా లోమ్ లు భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని అధికారులు, సంఘనాయకులతో సభకు జ్యోతిప్రజ్వలన చేసి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వి శ్వకర్మ దైవిక శిల్పి అని, దేవతల కోసం ఆయుధాలు, నగరాలు, రధాలను సృష్టించిన సృజనాత్మకత వ్యక్తి అని ,చేతి వృత్తుల ప్రాచుర్యంలోకి తేవాలని, శ్రేయస్సు కోసం పని ముట్లు,యంత్రాలు తయారు చేసి కళాకారుల ప్రాముఖ్యత గుర్తించేందుకు పాటుబడి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జడ్పి సి.ఇ.ఓ మాధురీ షా ,డి.సి.పి రాజమహేంద్ర నాయక్ , ఎ.ఎస్.పి పండేరి చేతన్ నితిన్, జిల్లా విశ్వబ్రాహ్మణ కుల సంఘం అద్యక్షులు రామేశ్వరచారి , రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కుల మహిళాసంఘం ఉపాద్యక్షులు గంగాభ వాని , జనగామ పట్టణ వడ్రంగి సంఘం అద్యక్షులు సాంబయ్య, జనగామ పట్టణ కార్పెంటర్స్ సంఘం ఉపాధ్యకులు సిద్దిరాములు, జిల్లా ఎ.ఎం.సి చైర్మన్ శివరాజ్ యాదవ్ , జిల్లా గౌడసంఘం (కే.జి.కే.ఎస్) ప్రధాన కార్యదర్శి బాల్డ్ వెంకటమల్లయ్య , జిల్లాకురుమ సంఘం ప్రధానకార్యదర్శి జాయమల్లేశం గారు జిల్లా రజక వృత్తిదారుల సంఘం అద్యక్షులు ఎద్నూరి మదార్, రాష్ట్ర వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రిదుర్గయ్య , జిల్లా దిశాకమిటి మెంబర్ బి. శ్రీనివాస్ , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహారావు , రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనరేట్ లో ప్రజా పాలన దినోత్సవం




**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. పోలీస్ కమిష నర్ సన్ ప్రీత్ సింగ్ కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. పలువురికి ఆయన బహుమతు లు, కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు, ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు పాలకుర్తి విద్యార్థి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఈనెల 14వ తేదీన స్టేషన్ఘన్పూర్ శివాని గురుకులంలో నిర్వహించిన టువంటి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాలకుర్తి జెడ్ పి హెచ్ ఎస్ పదవ తరగతివిద్యార్థి ఎల్లబోయిన చరణ్ తన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మామిళ్ళ సొమ్మల్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలు ఈనెల 22, 23, 24వ తేదీల్లో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండల కేంద్రంలో నిర్వహిస్తానని అన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్ గుగులోతు బలరాం బైకాని వెంకన్న అశోక్ రవి సుమత శోభ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మామిండ్ల సొమ్మల్లు, తల్లిదండ్రులు గ్రామస్తు లు అభినందించారు.

## పాలకుర్తిలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి ఆలయంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణులు పాల్గొని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, యజ్ఞ మహోత్సవం ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ,అర్చకులు ఆచార్య వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య,పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ముత్తోజు రాజు, ప్రధాన కార్యదర్శి కడార్ల భానుచందర్, శ్రీపాద ఉప్పలాచారి,రా మగిరి దామోదర్, కందుకూరి రాజేంద్ర చారి,నంగునూరి వెంకటేశ్వర్లు,శ్రీపాద శ్రీరాములు, నంగునూరి సత్యం,విశ్వనాధుల మోహనా చారి,పెందోట రవీంద్ర చారి,ముత్తోజు రాము,శ్రీపాద సోమేశ్వర చారి,రామగిరి నాగరాజు,అరేంద్ర అరవింద్,మారోజు బిక్షపతి,సోమరత్నం,పానుగంటి శివ తేజా పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341